పల్స్‌పోలియో విజయవంతం

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైంది. అక్కడక్కడ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మానకొండూర్‌లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలే కీలకమని పేర్కొన్నారు. హుజూరాబాద్‌లో చుక్కల మందుకు చక్కని స్పందన వచ్చిందని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ చందున్నారు. పోలియో గురించి పీవీ సాధన సమితి సభ్యులు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు.


మానకొండూర్‌లో పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


హుజూరాబాద్‌లో పోలియో చుక్కలు వేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు


హుజూరాబాద్: పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక


చుక్కలు వేస్తున్న జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు


తిమ్మాపూర్: చుక్కలు వేస్తున్న ఎంపీడీవో విజయ్‌కుమార్


ఇల్లందకుంట: పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ పావని


గన్నేరువరం: జంగపల్లిలో చుక్కలు వేస్తున్న ఎంపీటీసీ రాజేశం

క్లుప్తంగా

అయోధ్యకు తరలిన కనుకులగిద్దెవాసులు


జెండా ఊపుతున్న రమేశ్‌రెడ్డి

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కనుకులగిద్దె గ్రామానికి చెందిన పలువురు అయోధ్యలో కొలువుదీరిన బాలరాముడి దర్శనం కోసం ఆదివారం బయల్దేరారు. ఈమేరకు వీహెచ్‌పీ మండలాధ్యక్షుడు కంకణాల రమేశ్‌రెడ్డి కాషాయ జెండా ఊపి సాగనంపారు.

చొప్పదండి: వీహెచ్‌పీ ఆధ్వర్యంలో అయోధ్యకు వెళ్లే భక్తులు ఆదివారం స్థానిక మార్కెట్ రోడ్‌లోని భక్తాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక భక్తులు అయోధ్యకు తరలివెళ్తున్న నలభై మందికి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ మండల శాఖ అధ్యక్షుడు పడకంటి కృష్ణ, మొలుమూరి రమేశ్, సాయి భజన మండలి సభ్యులు పిట్టల రఘు, చీకట్ల లచ్చయ్య, మంచికట్ల విఠల్, గాజుల రాజ్‌కుమార్, దండె మహేశ్, గంగరాజు, రాజు, తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి ఎంపీ చేయూత


చెక్కు అందజేస్తున్న ఎంపీ బండి సంజయ్

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షుడు పంచకోటి రాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందాడు. కొద్దిరోజుల వ్యవధిలోనే భార్య మృతి చెందటంతో వారి పిల్లలు అనాథలయ్యారు. ఆదివారం ప్రజాహిత కార్యక్రమంలో భాగంగా గ్రామనికి వచ్చిన ఎంపీ మృతుడి కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయారు. పిల్లలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు మృతుడి కుమార్తె వివాహ నిమిత్తం రూ.2 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. పిల్లలకు ఎంపీ చెక్కును అందజేశారు. మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల


పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

సైదాపూర్: జిల్లా కేంద్రంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మాన కార్యక్రమానికి మండలం నుంచి గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా గౌడ కుల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన మండల గౌడ సంఘం సమావేశంలో సన్మాన వాల్‌పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. 10న ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ కులస్తుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మాచర్ల అంజయ్య గౌడ్, పర్కాల రమేశ్, న్యాదండ్ల రాజ్‌కుమార్, రాజు, ప్రభాకర్, సదానందం, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి


కోఆర్డినేటర్ వెంకటరాంబాబును సన్మానిస్తున్న ఆదర్శయూత్ సభ్యులు

వీణవంక: ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటుహక్కును వినియోగించుకోవాలని నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ వెంకటరాంబాబు అన్నారు. మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం, ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరాంబాబు మాట్లాడారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటును వినియోగించుకోవాలని, 18 ఏళ్లు నిండినవారు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం వెంకటరాంబాబును యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అధ్యక్షుడు నాగిరెడ్డి మధుసుధన్‌రెడ్డి, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

మానకొండూర్: మండలంలోని మద్దికుంట గ్రామనికి చెందిన మడికొండ లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని ఆదివారం గౌడ సంక్షేమ సంఘం మానకొండూర్ ఇన్‌చార్జి నవీన్‌కుమార్ పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తిరుపతి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

'మా ఊరు మహాలక్ష్మి' ప్రారంభం

- రేణికుంట గ్రామంలో ఆడపిల్లలకు ఆర్థికసాయం
- పుట్టగానే రూ.5,016 డిపాజిట్
- సొంతంగా ప్రారంభించిన వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి


ఆడపిల్లల తల్లిదండ్రులకు ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలు అందిస్తున్న వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి

తిమ్మాపూర్: టెక్నాలజీ ఎంత పెరుగుతున్నా ఆడపిల్లలపై వివక్ష మాత్రం పోవడంలేదు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని పథకాలు రూపొందించినా ఆడపిల్ల అనే భావన సమాజంలో ఇంకా తొలగిపోలేదు. ఈ భావనను తమ గ్రామంలో తొలగించాలని సంకల్పించాడు తిమ్మాపూర్ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి. ఆడ పిల్ల పుట్టుకను భారంగా భావించకూడదన్న సంకల్పంతో తన స్వగ్రామం రేణికుంటలో మా ఊరు మహాలక్ష్మి పథకాన్ని ఆదివారం ప్రారంభించారు. గ్రామంలో ఎవరికి ఆడపిల్ల పుట్టినా రూ.5,016 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయనున్నట్లు తెలిపారు. వీరారెడ్డి కూతురు జన్మదినం పురస్కరించుకొని గ్రామంలో ఈ పథకాన్ని 2022 నుంచి అమలు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం రెండేళ్లలో గ్రామంలో పుట్టిన ఆడపిల్లల వివరాలు సేకరించారు. ఇప్పటి వరకు 30 మంది ఆడపిల్లలను గుర్తించి వారి పేరిట రూ.5,016 చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఈ పథకం నిరంతరం కొనసాగుతుందని వీరారెడ్డి వెల్లడించారు. మహిళా సంఘాల సభ్యులకు యాభై కుర్చీలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ ఎలుక అనిత ఆంజనేయులు, కుంభం శ్రీనివాస్, సంటి సురేశ్, బొంగని రమేశ్, బోయిని దివాకర్, శంకర్, దేవేందర్‌రె డ్డి, వంశీ, బోయిని సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


కరాటే పోటీల్లో సాధించిన పతకాలు, బహుమతులతో చిన్నారులు

జమ్మికుంట: హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ తెలంగాణ పోలీస్ బెటాలియన్ హాల్లో ఆదివారం నిర్వహించిన సౌత్ ఇండియా నేషనల్ కరాటే పోటీల్లో వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కరాటే మాస్టర్ ఎస్‌కే జలీల్ ఆధ్వర్యంలో జమ్మికుంట గురుకుల పాఠశాలలోని 13 మంది విద్యార్థులు పోటీల్లో ప్రతిభ చాటారు. 15 సంవత్సరాల విభాగంలో మాతంగా ప్రణయ్ గోల్డ్ మెడల్, 13 సంవత్సరాల విభాగంలో యశ్వంత్, 12 సంవత్సరాల విభాగంలో రితిక్, శృతిక్, కార్తిక్, అక్షయ్‌రాజ్, సాయిరిత్విక్, సిల్వర్ మెడల్, 11 సంవత్సరాల విభాగంలో దూడపాక రిశ్విక్, మాట్లా యశ్వంత్, రిషి వర్ధన్, భరత్ పతకాలు, బహుమతులు సాధించారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అద్దంకి దయాకర్ దంపతులు, నిర్వాహకులు విద్యార్థులకు మెడల్స్, బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా మాస్టర్ జలీల్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ దూడపాక శ్రీనివాస్, ప్రిన్సిపల్ కుమారస్వామి విద్యార్థులను అభినందించారు.

నూతన కార్యవర్గం


శ్రీనివాస్‌రెడ్డి

సైదాపూర్: మండలంలోని బొమ్మకల్‌లో ఆదివారం రెడ్డి కుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా కేడిక శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా చిట్టి సర్వేశ్వర్‌రెడ్డి, కార్యదర్శిగా లక్కిరెడ్డి విజేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఏలూరి మహేందర్‌రెడ్డి, కోశాధికారిగా పూరెల్లి శ్రీనివాస్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఎన్నుకున్న కులస్తులకు శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

గౌడ యువజన సంఘం

చొప్పదండి: పట్టణ గౌడ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా బొమ్మగాని రంజిత్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా పూదరి మధు, ప్రధాన కార్యదర్శిగా బొడిగె సాయికృష్ణ, శ్రవణ్, ఉపాధ్యక్షుడిగా గుర్రం సాయికృష్ణ, బొడిగె శ్రీనివాస్, కోశాధికారిగా బొడిగె గంగరాజు, కార్యదర్శులుగా బొడిగె మణిచంద్ర, పొన్నం శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా మేడి రాకేశ్, ప్రచార కార్యదర్శులుగా బొడిగె ప్రవీణ్, బొడిగె చంద్రశేఖర్‌లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్యగౌడ్, బత్తిని ప్రశాంత్‌లు అభినందించారు.

సన్మానం


అంజలిని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన ఎడవెల్లి అంజలి డీఎల్ ఉద్యోగం సాధించడంతో గోపాల్‌రావుపేట లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆదివారం శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కర్ర ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి రాంపెల్లి శ్రీనివాస్, ప్రతినిధులు కర్ర శ్యాంసుందర్‌రెడ్డి, కర్ర రాజిరెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, కోట్ల మల్లేశం, ముదుగంటి రాజిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, చాడ దామోదర్‌రెడ్డిలతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

గన్నేరువరం ఎస్సైగా నరేశ్

గన్నేరువరం: గన్నేరువరం ఎస్సైగా తాండ్ర నరేశ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన చందా నరసింహారావు కరీంనగర్ ట్రెనింగ్ సెంటర్‌కు బదిలీపై వెళ్లారు. తాండ్ర నరేశ్ కరీంనగర్ ట్రాన్స్‌కో ఎస్‌పీడీసీఎల్ నుంచి గన్నేరువరం మండలానికి బదిలీపై వచ్చారు. కాగా పలువురు నాయకులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.

బీజేపీ నాయకుల సంబరాలు

మానకొండూర్: బీజేపీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా మొదటి జాబితాలో సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్‌కు మళ్లీ టికెట్ కేటాయించినందుకు మానకొండూర్‌లో ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో డప్పుచప్పుళ్ల మధ్య ర్యాలీ నిర్వహించి సంబురాలు చేసుకున్నారు. అనంతరం టపాసుల పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాయకులు లక్ష్మణాచారి, తిరుపతి, రమణ, రాజిరెడ్డి, రమేశ్, అం.నేయులు, కిరణ్, సాయి, రంజిత్, అశ్వన్‌తేజ, సునంద్, నాగయ్య, రాకేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

రామడుగు: బీజేపీ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. కరీంనగర్ ఎంపీగా రెండోసారి బండి సంజయ్ గెలుపు ఖాయమని నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌పటేల్, నరేష్, రామ్, శ్రీని వాస్, అనిల్, అంజిబాబు, రవీందర్, మల్లయ్య, చిరంజీవి, మల్లేశం, కనకయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

నిరుపేదలను బలి చేయొద్దు

చొప్పదండి: రద్దయిన గృహలక్ష్మి లబ్ధిదారులను ఇందిరమ్మ ఇళ్ల కింద ఎంపిక చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు రాజకీయం కోసం నిరుపేదలను బలిచేయొద్దని సూచించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం ఆగస్టులో గృహలక్ష్మి లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రొసీడింగ్స్ అందించారని, ఇప్పుడు ఇల్లు మంజూరైందనే భావనతోనే ఉన్నారని, కొత్త ప్రభుత్వం మాత్రం మళ్లీ దరఖాస్తులు స్వీకరించి ఎంపిక చేస్తామనడం భావ్యం కాదన్నారు. ఇప్పటికే ఇల్లు మంజూరైందని కొందరు దరఖాస్తు చేయలేదని, పలువురు బేస్‌మెంట్ వరకు ఇండ్లు నిర్మించి బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. నిరుపేదలను రాజకీయ వైషమ్యాలతో బలి చేస్తే త గిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

11న వేలం

తిమ్మాపూర్: నల్లగొండ శ్రీసీతారామ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో హోళీ పండుగ సందర్భంగా నిర్వహించే జాతర కోసం ఆలయ ఆవరణలో దుకాణాల నిర్వహణకు 11న బహిరంగ వేలం నిర్వహిస్తామని ఈవో ఉడుతల వెంకన్న తెలిపారు. టెంకాయలు, లడ్డు, పులిహోర, తదితరవాటికి వేలం ఉంటుందని, దరావత్తు సొమ్ము రూ. 10 వేలు, రూ. 50 వేలు చెల్లించాల్సి ఉంటుందని, దుకాణాలు పొందిన వారు మార్చి 16 నుంచి 30 వరకు దుకాణాలు నిర్వహించుకోవచ్చని పేర్కొన్నారు.

వివాహిత ఆత్మహత్య

గంగాధర: మండలంలోని గట్టుభూత్కూరు గ్రామంలో నేరెళ్ల లక్ష్మి (46) అనే యువతి ఆదివారం వ్యవసాయబావిలో పడి ఆత్మహత్య చేసుకుంది. గ్రామస్తుల సమాచారం ప్రకారం.. లక్ష్మిగత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. డాక్టర్లు రెస్టు తీసుకోవాలని సూచించారు. దీంతో మానసికంగా బాధపడుతున్న లక్ష్మి ఇంటి సమీపంలోని వ్యవసాయబావిలో పడి ఆత్మహత్య చేసుకుంది. భర్త చాలా ఏళ్ల క్రితం మృతి చెందగా లక్ష్మికి ఒక కూతురు ఉండగా వివాహమైంది.

భర్త ప్రోత్సాహంతో నాలుగు ఉద్యోగాలు


భర్త అనిల్‌తో హైమావతి

జమ్మికుంట: భర్త ప్రోత్సాహంతో ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు ఎంపికయ్యారు నాగవెల్లి హైమావతి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో హైమవతి పదో తరగతి, ఇంటర్ నర్సంపేట, డిగ్రీ హనుమకొండ, పీజీ హైదరాబాద్‌లో పూర్తి చేశారు. 2014లో జమ్మికుంట పట్టణానికి చెందిన నాగవెల్లి అనిల్‌తో వివాహమైంది. భర్త ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. గృహిణిగా ఉంటున్న సమయంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే ఆకాంక్షను భర్తకు తెలపడంతో ఆయన ప్రోత్సహించి అండగా నిలిచారు. ప్రైవేటు లెక్చరర్‌గా పనిచేస్తూ పదేళ్లుగా పరీక్షలకు ప్రిపేర్ అవుతూ జేఎల్, పీజీటీ, టీజీటీ జనరల్, ఫిజికల్ సైన్స్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి


జమ్మికుంటలో ఏసీపీ శ్రీనివాస్‌జీ , ఆర్‌ఏఎఫ్, సీఐ రవి, పోలీసుల కవాతు

హుజూరాబాద్: ప్రశాంత వాతావరణంలో ఎంపీ ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ అన్నారు. ఆదివారం పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగకుండా రాపిడ్ యాక్షన్ బలగాల సేవలు వినియోగించుకోనున్నామని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ సీఐ రమేశ్, ఆర్‌ఏఎఫ్ అధికారులు బిస్వరాజన్ సాహు, రాబీంద్ర రోషన్, పీఎస్ పూజేరీ, లలితా గోప్ నారాయణ్ పాల్గొన్నారు.

జమ్మికుంట: జమ్మికుంట పట్టణంలో ఆదివారం రాత్రి ఏసీపీ శ్రీనివాస్‌జీ, టౌన్ సీఐ వరగంటి రవి ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్(ఆర్‌ఏఎఫ్), పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. మున్సిపల్, మండలంలోని ప్రజలకు నమ్మకంగా భద్రత కల్పిస్తామని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా, ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ఈసందర్భంగా ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌కు పోలీసులు స్వాగతం పలికి సన్మానించారు.

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి


ఆందోళన చేస్తున్న జేఏసీ నాయకులు

గన్నేరువరం: గన్నేరువరం మండలం నుంచి కరీంనగర్ వరకు మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని బ్రిడ్జి సాధన సమితి చైర్మన్ సంపతి ఉదయ్ కోరారు. ఆదివారం మండలకేంద్రంలో నిరసన తెలిపారు. ఎంపీ బండి సంజయ్‌కుమార్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చారని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల సమయం వచ్చిన ఆ హామీ నెరవేర్చలేదన్నారు. కరీంనగర్‌కు 12 కిలోమీటర్ల దూరంలో గన్నేరువరం ఉండేదని, ఎల్‌ఎండీ నిర్మాణంతో మండల ప్రజలకు 40 కిలోమీటర్ల దూరభారం పెరిగిందని, విద్య, వైద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని తెలిపారు. రాజన్నసిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం, సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలాల ప్రజలకు కరీంనగర్ వెళ్లడానికి బ్రిడ్జి ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికలో బ్రిడ్జి అంశమే ప్రధాన ఎజెండాగా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పుల్లెల జగన్, ప్రధాన కార్యదర్శి పుల్లెల రాము, నాయకులు బామండ్ల రవీందర్, పుల్లెల మల్లయ్య, గర్శకుర్తి తిరుపతి, పర్శరాం, రాజయ్య, కనుకయ్య, బాలయ్య, మల్లయ్య, మధు, అంజయ్య, చంద్రశేఖర్, శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలో ఎరుకలకు ప్రాధాన్యమివ్వాలి


నియామకపత్రం అందజేస్తున్న తిరుపతి

జమ్మికుంట: రాష్ట్రంలో ఎరుకల కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కెంసారపు తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని మడిపల్లి గ్రామంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జమ్మికుంట మండల సమావేశం నిర్వహించారు. ఎరుకలకు ఆరు గ్యారంటీల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిరుద్యోగ కులకు స్వయం ఉపాధి పథకాలు, రుణాలు, స్థలాలు మంజూరు చేయాలని, రాజకీయ అవకాశాలు కల్పించాలన్నారు. అనంతరం జమ్మికుంట మండల అధ్యక్షుడిగా సమ్మయ్య, మండల వర్కింగ్ అధ్యక్షుడిగా ఎల్లస్వామి, ప్రధాన కార్యదర్శిగా అ శోక్, ఉపాధ్యక్షులుగా రాజయ్య, అజయ్, తిరుపతి, సహాయ కార్యదర్శులుగా వీరయ్య, రవి, బాపురావు, దుగ్యాల రవిని ఎన్నుకొని నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎరుకల ప్రజా సమితి అధ్యక్షుడు తిరుపతి సంపత్, నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భాగవత ప్రదర్శన



శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్‌లో శనివారం భాగవత ప్రదర్శన ఆకట్టుకుంది. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వర్గీయ రామ్మూర్తి స్మారకార్థం శ్రీనటరాజ కళామండలి, శివరామకృష్ణ భజనమండలి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కళాకారులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, పాపిరెడ్డి, కుమారస్వామి, సత్యనారాయణ, సమ్మిరెడ్డి, రమేశ్, మురళి పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో పత్తి దగ్ధం



మానకొండూర్: మండలంలోని చెంజర్ల గ్రామంలో షార్ట్‌సర్క్యూట్‌తో ఆదివారం రాత్రి ఓ వ్యాపారికి చెందిన పత్తి దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాలులు.. గ్రామంలో వ్యాపారి పరుపులు తయారు చేస్తూ విక్రయిస్తున్నాడు. ఆదివారం రాత్రి విద్యుదాఘాతంతో పత్తికి నిప్పంటుకోగా పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా సీఐ రాజ్‌కుమార్, పోలీసు, ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని రెండు ఫైరింజన్‌లతో మంటలు ఆర్పివేశారు. రేకులషెడ్డులోని పత్తి కాలిపోవడంతో నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.